కాంగ్రెస్‌కు డబుల్ షాక్!

14 లేదా 15న లోక్‌సభ షెడ్యూల్ ప్రకటన?

రేపటి నుంచి కశ్మీర్‌లో సీఈసీ పర్యటన

అది పూర్తయిన తర్వాతే ఎన్నికల షెడ్యూల్

న్యూఢిల్లీ, మార్చి 9: సార్వత్రిక ఎన్నికల ప్రకటనపై ఇప్పటికే పలు ఊహాగానాలు వె లువడుతున్నాయి. నేడో రేపో షెడ్యూల్ వెలువడుతుందని చాలా మంది భావిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతం గా ఉన్న జమ్ము, కశ్మీర్‌లో భారత ఎన్నికల సం ఘం ఈనెల 11 నుంచి 13 వరకు పర్యటించనుంది. అక్కడ ఎన్నికలు నిర్వహిం చే పరిస్థితులు ఉన్నాయా? తదితర అం శాలను ఈసీ పరిశీలించనుంది. ఆ పరిశీలన పూర్తయిన తర్వాతే ఈ నెల 14 లే దా 15న మాత్రమే సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేస్తుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

సుప్రీం ఆదేశాలతో...

జమ్ము-కశ్మీర్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ లోగా ఎన్నికలు నిర్వహించాలంటూ 370వ ఆర్టికల్ రద్దు సమర్థన సందర్భం గా సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అక్కడ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పరిస్థితులు అనువుగా ఉన్నాయా? లోక్ సభ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సాధ్యమవుతుందా? తదితర అంశాలను పరిశీలించాలని ఈసీ ప్యాన ల్‌ను కేంద్రం కోరింది. దీని మేరకు యూటీకి వెళ్లనున్న ఈసీ పరిశీలన పూర్త యిన వెంటనే ఎన్నికల తేదీల ను ప్రకటి స్తుందని ఒక ఉన్నతాధికారి తెలిపారు.

ఎన్నికలకు అనుకూలమేనా?

ఇక జమ్ము-కశ్మీర్ విషయానికొస్తే అక్క డ 370వ అధికరణ రద్దు తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, శాంతి భద్రత లు, ఎన్నికల నిర్వహణకు ఎంత సం ఖ్యలో భద్రతా బలగాలను మోహరిం చాలి? అంశాలను ప్రధాన ఎన్నికల అధి కారి రాజీవ్ కుమార్ తదితరులతో కూడి న బృందం నిశితంగా పరిశీలిస్తుంది.

'ఎస్‌బీఐ వివరాలు వెల్లడించే వరకు షెడ్యూల్ ప్రకటించొద్దు'

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ర ద్దు చేసిన ఎన్నికల బాండ్లకు సం బంధించిన సమాచారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమర్పిం చే వరకు ఎన్నికల షెడ్యూల్‌ను వి డుదల చేయవద్దంటూ 79 మం ది మాజీ ప్రభుత్వ అధికారులు ఎ న్ని కల సంఘానికి విజ్ఞప్తి చేశారు. లోక్ సభ ఎన్నికలకు ముందు ఈ సమాచారాన్ని క్రోడీకరించలేమం టూ ఎస్‌బీఐ చేస్తున్న వాదనను చూస్తే బాండ్ల ద్వారా క్విడ్ ప్రోకోకు పాల్పడిందన్న విమర్శల నుంచి ప్రభుత్వాన్ని రక్షించడానికి ప్రయ త్నిస్తున్నట్టు కనబడుతున్నదని 'కా నిస్టిట్యూషనల్ కండక్ట్ గ్రూప్' పేరిట సీఈసీకి లేఖ రాశారు.

ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా

తక్షణమే ఆమోదించిన రాష్ట్రపతి ముర్ము

బెంగళూరు, మార్చి 9: మరో అయిదారు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని భావిస్తున్న తరుణంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ శనివారం తన పదవికి రాజీనామా చేశా రు. రాష్ట్రపతి వెంటనే దాన్ని ఆమోదించారు. ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ పదవీకా లం 2027 వరకు ఉన్నది. మాజీ ఐఏఎస్ అధికారి అయిన అరుణ్ 2022, నవం బర్ 21న ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పట్లో ఆయన కేంద్ర భారీ పరిశ్రమల కార్యదర్శిగా పనిచేయటంతో ఎన్నికల కమిషనర్‌గా ఆయన నియా మకం వివాదాస్పదమైంది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023లోని సెక్షన్ 11లోని క్లాజ్ (1) ప్రకారం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ లేదా ఎలక్షన్ కమిషనర్ ఎప్పుడైనా తమ రాజీనామాను రాతపూర్వకంగా రాష్ట్రపతికి పంపవచ్చు. అరుణ్ గోయల్ కూడా రాజీ నామా చేయడంతో ప్యానెల్‌లో సీఈసీ రాజీవ్‌కుమార్ మాత్రమే మిగిలారు.

రెబల్స్ సహా 9 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరిక!

మధ్యప్రదేశ్‌లో కాషాయ కండువా కప్పుకొన్న నేతలు

రిషికేశ్, మార్చి 9: లోక్‌సభ ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతు న్నాయి. కాంగ్రెస్ పాలిత హిమాచల్ కాంగ్రె స్‌లో రాజకీయ సంక్షోభం మరింత ముది రింది. మరోవైపు మధ్యప్రదేశ్‌కు చెందిన సీని యర్ నేత సురేశ్ పచౌరీ, కొందరు మాజీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఆరు మంది రెబల్స్‌తో సహా 9 మంది ఎమ్మెల్యేలు బీజేపీలో చేరినట్టు సమా చారం. శనివారం వీరంతా హర్యానా నెంబర్ ప్లేట్ ఉన్న బస్సులో బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌కు చేరుకున్నారు. వారంతా రిషికే శ్‌లోని తాజ్ హోటల్‌లో దిగారు. అధికార కాంగ్రెస్‌లో అంతర్గత పోరు సమసిపోలేదని వారంతా సంకేతాలిచ్చారు. రాష్ట్ర సీఎం సుఖ్విందర్ సుఖు ఢిల్లీకి వెళ్లిన రెండు రోజుల తర్వాత ఈ పరిణామం చోటు చేసుకున్నది. లోక్‌సభ ఎన్నికలపై చర్చించడంతోపాటు స్థానిక రాజకీయ పరిస్థితులపై నివేదిక సమ ర్పించేందుకు సీఎం సుఖ్విందర్ ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం. తిరుగుబాటు చేసిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకుంటారా? అన్న ప్రశ్నకు చేసిన తప్పును గుర్తించిన వారు మరో అవకాశం పొందగలరని నర్మగర్భంగా సీఎం సమాధాన మిచ్చారు. అంతకు ముందు హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ మాట్లా డుతూ ఇప్పుడు బంతి జాతీయ నాయకత్వం కోర్టులో ఉన్నదని చెప్పారు. గత నెల రాజ్య సభ ఎన్నికల్లో ఆరుగురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బీజేపీకి అనుకూలంగా ఓటు వేసిన విషయం విదితమే. దీంతో ఆరుగురు పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. స్పీకర్ చర్యను వ్యతిరే కిస్తూ తిరుగుబాటు ఎమ్మెల్యేలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పార్టీలో సంక్షోభాన్ని ఎదుర్కోవటంలో రాష్ట్ర సీఎం సుఖ్విందర్ విఫ లమైనట్టు పార్టీ అధ్యక్షుడు ఖర్గేకు ఇదివరకే నివేదికలు అందాయని పార్టీ వర్గాలు వెల్లడిం చాయి. మరోవైపు హిమాచల్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో పతనం కానున్నదని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ జోస్యం చెప్పారు. శని వారం హరిద్వార్‌లో మాట్లాడుతూ సుఖు ప్రభుత్వం అంతర్గత విభేదాలతో అల్లాడిపో తోందని, దీని వల్ల ఆ ప్రభుత్వం ఎంతో కాలం మనుగడ సాగించలేదని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా కాంగ్రెస్ తుడి చిపెట్టుకుపోతుందని కూడా ఆయన అన్నారు.

రెబెల్ ఎమ్మెల్యేలను గొర్రెల్లా తిప్పుతున్నారు

అనర్హత వేటు పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మె ల్యేలను గొర్రెలను కాపాడినట్టు బీజేపీ కాపు కాస్తున్నదని హిమాచల్ సీఎం సుఖు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని ఒక చోట ఉంచకుండా తిప్పుతున్నారని మండిపడ్డారు. మండిలో ఓ సభలో మాట్లాడుతూ తిరుగుబాటు ఎమ్మెల్యే లను మొదట హర్యానాలోని పంచకులలో ఓ హోటల్‌లో ఉంచారని, ఆ తర్వాత చార్టర్డ్ విమానంలో డెహ్రాడూన్‌కు తరలించారని, ఇప్పుడు రిషికేశ్‌లోని ఓ హోటల్ లో ఎందుకు ఉంచాల్సి వచ్చిందని ప్రశ్నించారు.

ముదిరిన హిమాచల్ ప్రదేశ్ రాజకీయ సంక్షోభం



హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు (ఫైల్)

'కులాల ప్రాతిపదికన దేశాన్ని విభజిస్తున్న కాంగ్రెస్'

భోపాల్: మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ సీని యర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సురేశ్ పచౌరీ, మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ రజుఖేడీ, కొందరు మాజీ ఎమ్మెల్యేలు సహా మొత్తం 11 మంది నేతలు శని వారం బీజేపీలో చేరారు. ముఖ్య మంత్రి మోహన్ యాదవ్, మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు వీడీ శర్మ సమక్షంలో వీరంతా బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పీవీ నరసింహా రావు మంత్రివర్గంలో సురేశ్ కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రిగా, నాలుగు సార్లు కాంగ్రెస్ రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. దాదాపు ఇరవై ఏండ్ల క్రితం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యత లను కూడా నిర్వహించారు. బీజేపీలో చేరిన తర్వాత సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ కుల రహిత, వర్గ రహిత పార్టీ అని చెప్పుకుంటుం దని, అందుకు విరుద్ధంగా ఆ పార్టీ కులాల ప్రాతిపదికన దేశాన్ని విభజిస్తు న్నదని మండిపడ్డారు.

ప్రపంచ సుందరిగా క్రిస్టినా పిస్కోవా

గ్రాండ్ ఫినాలేలో నిష్క్రమించిన సిని శెట్టి

ముంబై, మార్చి 9: ప్రపంచ సుందరి కిరీటాన్ని చెక్ రిపబ్లిక్ అందగత్తె క్రిస్టినా పిస్కోవా(24) దక్కించుకు న్నారు. భారత్‌కు చెందిన సిని శెట్టి గ్రాండ్ ఫినాలేలో నిష్క్రమించారు. ముంబై బీకేసీలోని జియో వరల్డ్ కన్వె న్షన్ సెంటర్‌లో శనివారం రాత్రి వైభ వంగా జరిగిన 71వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే పోటీలో పిస్కోవా అంతిమ విజేతగా నిలిచారు. ఆమెకు 70వ మిస్ వరల్డ్ కరోలినా బైలావ్‌స్కా కిరీటాన్ని అలంకరించారు. లెబనాన్‌కు చెందిన లెస్మినా జైటౌన్ మొదటి రన్నరప్‌గా నిలిచారు. లా, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లలో డిగ్రీలు చేసిన క్రిస్టినా మోడల్‌గా పనిచేస్తున్నారు. ఓ సేవా సంస్థ స్థాపించి అందులో పనిచేస్తున్నారు.

వెలుగులోకి నిజ్జర్ హత్య దృశ్యాలు

ఒట్టావా, మార్చి 9: ఖలిస్థానీ ఉగ్ర వాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య దృశ్యాలు మొదటిసారి వెలుగులోకి వచ్చాయి. గత ఏడాది జూలై 18న కెనెడాలోని బ్రిటిష్ కొలంబియాలో పికప్ వ్యాన్‌లో వెళ్తున్న నిజ్జర్‌ను సెడాన్ కారుతో అడ్డగించిన ఆరుగురు వ్యక్తులు ఆయనపై పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరుపుతున్నట్టుగా ఈ వీడియోలో కనిపిస్తున్నది. కాల్పుల అనంతరం అప్పటికే అక్కడ వేచి ఉన్న మరో కారులో వారు పారి పోయారు.

పాక్ అధ్యక్షుడిగా జర్దారీ ఎన్నిక

ఇస్లామాబాద్: పాకిస్థాన్ 14వ అధ్య క్షుడిగా ఆసిఫ్ అలీ జర్దారీ (68) శని వారం ఎన్నికయ్యారు. పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కో చైర్మన్ అయిన ఆయన దేశాధ్యక్ష పదవిని చేపడుతుం డటం ఇది రెండోసారి. పీపీపీ, పీఎం ఎల్-ఎన్ మద్దతుతో పోటీ చేసిన ఆయన సున్నీ ఇత్తెహాద్ కౌన్సిల్ అభ్యర్థి మహమూద్ ఖాన్ అచక్ జాయ్ (75)ను ఓడించారు. జర్దారీకి 255 ఓట్లు, మహమూద్‌కు 119 ఓట్లు లభించాయి.

మధ్యప్రదేశ్ సచివాలయంలో

అగ్ని ప్రమాదం

భోపాల్, మార్చి 9: మధ్యప్రదేశ్ రాజ ధాని భోపాల్‌లోని రాష్ట్ర సచివా లయం 'వల్లభ్ భవన్'లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మూడో అంత స్తులో శనివారం ఉదయం మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు రావడంతో గుర్తించిన పారిశుధ్య కార్మి కులు వెంటనే అధికారులను అప్ర మత్తం చేశారు. సమాచారం అందు కున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని..20 అగ్నిమాపక యంత్రా లతో మంటలను అదుపుచేశారు.

'సౌదీ అల్లుడి నుంచి కూతురిని కాపాడండి'

హైదరాబాద్: సౌదీ అరేబియాలో ఉంటున్న తన అల్లుడి బారి నుంచి తన కుమార్తెను, ఆమె పిల్లలను కాపా డాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌కు హైదరాబాద్ మహిళ సవేరా బేగం విజ్ఞప్తి చేశారు. తన కుమార్తె సవేరా బేగం(28)కు, అలి హుస్సేన్ (45)తో 2013లో వివాహం జరిపించామని తెలిపారు. అయితే ఇటీవల మక్కాలో ఉండే తమ అల్లుడు తన కూతురిని, ముగ్గురు మనవండ్లను వేధిస్తున్నాడని ఆమె తెలిపారు. భర్త బారి నుంచి తప్పించుకొని ఒక హోటల్లో తల దాచుకున్న తన కుమార్తెను, ఆమె పిల్ల లను కాపాడి, వారిని భారత దేశానికి రప్పించాలని కోరారు. ఇందుకు విదే శాంగ మంత్రి సానుకూలంగా స్పందిం చారని సవేరా బేగం తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి ఎంపీ గుడ్ బై

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీకి షాక్ తగిలింది. ఝార్‌గ్రామ్ బీజేపీ ఎంపీ కునార్ హెంబ్రామ్ శని వారం పార్టీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల పార్టీని వీడుతు న్నట్టు పేర్కొన్నారు. రాజీనామా తర్వాత ఆయన మాట్లాడుతూ.. ఇకపై తాను రాజకీయాల్లో ఉండదల్చుకోలే దని వెల్లడించారు. తన బదులు మరొ కరు ఎంపీగా అవకాశం దక్కించుకోవ టానికి ఇదే సరైన సమయమని భావి స్తున్నానని చెప్పారు.

నీట్-ఎండీఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఈ నెల 11 ఆఖరు తేదీ

న్యూఢిల్లీ : దంత వైద్య విద్యలో పీజీ కోర్సు అయిన ఎండీఎస్‌లో ప్రవేశాని కి నిర్వహించే నీట్-ఎండీఎస్ 2024 ప రీక్ష కోసం రిజిస్ట్రేషన్ విండోను తిరిగి తెరిచి నట్టు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ప్రకటించింది. సవ రించిన షెడ్యూల్ ప్రకారం 2024 ఏప్రిల్ 1 నుంచి జూన్ 30లోగా ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేయడంతో పాటు సంబంధిత అర్హ తలు కలిగిన అభ్యర్థులు ఈ ఏడాది మార్చి 9 నుంచి 11 లోగా తమ దరఖా స్తులను పంపవచ్చు. నీట్-ఎండీఎస్ 2024 పరీక్ష ఈ నెల 18న జరుగు తుంది. అడ్మిట్ కార్డులను 15న జారీ చేస్తారు. ఫలితాలను ఈ ఏడాది ఏప్రిల్ 18న ప్రకటిస్తారు.

రాముడిపైనా ఈడీ దాడులు జరిగేవి

బడ్జెట్ ప్రసంగంలో బీజేపీపై కేజ్రీవాల్ విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 9: 'శ్రీరాముడు కనుక ఇప్పుడు ఉండి ఉంటే.. అతడిని తమ పార్టీలో చేరమని బీజేపీ ఒత్తిడి చేసేది..కుదరదని రాముడు చెబితే.. అతనిపై సీబీఐ, ఈడీలను బీజేపీ ఉసిగొల్పేది' అని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయి లో విరుచుకుపడ్డారు. ఇటీవల ఆప్ ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సీఎం కేజ్రీ వాల్ శనివారం అసెంబ్లీలో మాట్లాడుతూ బీజేపీ వైఖరిని ఎండగట్టారు. తమ ప్రభుత్వం వికాస్ లేదా అభివృద్ధి నమూనాను అనుసరిస్తుంటే.. బీజేపీ మాత్రం ప్రతిపక్ష పార్టీలు, వాటి ప్రభుత్వాలను పడగొట్టడం లాంటి వినాశ లేదా విధ్వంస నమూనాను అనుసరి స్తున్నదని కేజ్రీవాల్ ఆరోపించారు.

ఆర్జేడీ నేత నివాసాల్లో ఈడీ సోదాలు

ఇసుక అక్రమ మైనింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కే సులో ఈడీ అధికారులు శనివారం బీహార్ రాజధాని పాట్నాలోని ఏడు ప్రాంతాల్లో సో దాలు నిర్వహించారు. సోదాలు జరిగిన ప్రాంతాలు ఆర్జేడీ నేత సుభాష్ యాదవ్‌కు చెందినవిగా ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. ఇసుక అక్రమ తవ్వకంలో సుభాష్ యాదవ్ పాత్ర ఉన్నదని ఈడీ అధి కారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడులో కూడా అక్రమ ఇసుక మైనింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులోనూ ఈడీ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సోదాలు చేపట్టింది.

2వేల కోట్ల డ్రగ్స్ కేసులో సినీ నిర్మాత అరెస్ట్

తెరపైకి మంత్రి ఉదయనిధి పేరు

న్యూఢిల్లీ, మార్చి 9: దేశంలో భారీ మాదక దద్రవ్యాల అక్రమ రవాణా సూత్ర ధారి అయిన ఒక తమిళ సినీ నిర్మాతను నార్కోటిక్స్ అధికారులు అరెస్ట్ చేశారు. సుమారు రూ.2 వేల కోట్ల విలువైన డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడి తప్పించుకు తిరుగ తున్న డీఎంకే మాజీ నేత, సినీ నిర్మాత జాఫర్ సిద్ధిక్‌ను అరెస్ట్ చేసినట్టు నార్కో టిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) శని వారం వెల్లడించింది. కాగా అరెస్టయిన జాఫర్ తాను తమిళనాడు సీఎం స్టాలిన్ కుమారుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు 7 లక్షల రూపాయలు (వరద సహాయ నిధికి రూ.5 లక్షలు, పార్టీ నిధికి రూ.2 లక్షలు) ఇచ్చినట్టు దర్యాప్తు అధికారులకు తెలపడం సంచలనం సృష్టించింది.

వ్యూహాత్మకం.. 'సేలా' సొరంగం

ప్రపంచంలోనే ఎత్తయిన మార్గంలో ప్రారంభం • చైనా సరిహద్దుకు సైన్యం వేగంగా చేరుకొనే అవకాశం

ఈటానగర్/న్యూఢిల్లీ, మార్చి 9: భారత్-చైనా సరిహద్దుల్లోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన వ్యూహాత్మక సేలా టన్నెల్‌ను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. అరుణాల్‌ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్, వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో పాల్గొన్న మోదీ ఈ టన్నెల్‌ను వర్చువల్‌గా జాతికి అంకితం చేశారు. ఈ టన్నెల్ అరుణాచల్‌ప్రదేశ్‌లోని చైనా సరిహద్దు ప్రాంతమైన వ్యూహాత్మక తవాంగ్ రీజియన్‌కు అన్ని వాతావరణ పరి స్థితుల్లోనూ కనెక్టివిటీ కల్పిస్తుంది. బలిపా రా-చారిదౌర్-తవాంగ్ రోడ్డులో మంచు, కొండ చరియలు విరిగిపడటం వంటి సవా ళ్లను అధిగమించే లక్ష్యంతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. దీని ద్వారా అత్యవసర సమ యాల్లో భద్రతా బలగాలు, ఆయుధ వ్యవ స్థను వాస్తవధీన రేఖ(ఎల్‌ఏసీ) సరిహద్దు ప్రాంతాలకు వేగంగా చేర్చేందుకు అవకాశం ఉంటుందని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచంలోనే అధిక ఎత్తులో నిర్మించిన అత్యంత పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా సేలా గుర్తింపు పొందింది.



సేలా టన్నెల్ విశేషాలు

- సముద్ర మట్టానికి 13 వేల అడుగులకు పైగా ఎత్తులో నిర్మాణం.
- రూ.825 కోట్లతో ఆస్ట్రియా టన్నెలింగ్ పద్ధతిని ఉపయోగించి నిర్మాణం.
- ఉన్నత స్థాయి భద్రతా ప్రమాణాల ఏర్పాటు
- రెండు టన్నెల్స్, ఒక లింక్ రోడ్డు. టన్నెల్-1 సింగిల్ ట్యూబ్‌తో 980 మీటర్ల పొడవు ఉంటుంది. అదే టన్నెల్-2 రెండు లైన్లతో(ఒకటి ట్రాఫిక్, మరొకటి అత్యవసర సర్వీ సులకు) 1,555 మీటర్ల పొడవు కలిగి ఉంది. ఈ రెండు టన్నెళ్ల మధ్య లింకు రోడ్డు పొడవు 1,200 మీటర్లు ఉంటుంది.
- చైనా సరిహద్దులు ఎత్తుగా ఉండటంతో చైనా ఆర్మీ సులభంగా భారత బలగాల కద లికలను కనిపెట్టగలవు. అయితే సేలా సొరంగ మార్గం అందుబాటులోకి రావడంతో వారికి ఆ చాన్స్ ఉండదు.

మళ్లీ తెరుచుకున్న రామేశ్వరం కేఫ్

ప్రైవేట్, పోలీసు బందోబస్తు ఏర్పాటు

బెంగళూరు, మార్చి 9: బెంగళూ రులో మార్చి 1న బాంబు పేలుడు జరిగిన రామేశ్వరం కేఫ్‌ను శని వారం మళ్లీ తెరిచారు. పేలుడు జరి గిన ఎనిమిది రోజుల్లోనే మరమ్మ తులు పూర్తి చేసి కేఫ్‌ను ప్రారంభిం చింది యాజమాన్యం. జాతీయ గీతం ఆలపించి కేఫ్‌ను ప్రారంభించి జాతీయ స్ఫూర్తిని చాటుకుంది. కేఫ్‌లో మరోసారి ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా భద్రతను బలోపేతం చేశామని యజమాని రాఘవేంద్రరావు తెలి పారు. తమ సెక్యూరిటీ సిబ్బందికి విశ్రాంత సైనికులతో శిక్షణ కూడా ఇప్పించనున్నట్టు చెప్పారు. పేలు డుకు సంబంధించి సీసీటీవీ పుటేజ్ మొత్తం దర్యాప్తు సంస్థలకు అందిం చామని తెలిపారు. పోలీసులు కూడా రామేశ్వరం కేఫ్ వద్ద భద్రత ఏర్పాటు చేశారు.

నేడు రైతుల 'రైల్ రోకో'

ఎంఎస్పీ చట్టబద్ధతకు డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 9: పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత సహా ఇతర డిమాండ్ల పరి ష్కారానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేం దుకు రైతు సంఘాలు ఆదివారం 'రైల్ రోకో' చేపట్టనున్నాయి. ఎస్కేఎం(నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో జరుగ నున్న ఈ నిరసన కార్యక్రమానికి రైతు సంఘాలు సిద్ధమయ్యాయి. రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ మాట్లాడుతూ కేంద్రం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎంఎస్పీకి చట్ట బద్ధత కల్పించే బాధ్యత నుంచి తప్పించుకు పోవద్దని హితవు పలికారు. రైతులు మనుగడ సాధించాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫా ర్సుల మేరకు 'సీ2+50 శాతం' విధానంలో అన్ని పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేఎంఎం నేత శర్వాన్ సింగ్ పంధేర్ మాట్లాడుతూ రైల్ రోకోలో భాగంగా రైతులు పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో రైలు పట్టాలపై బైఠాయిస్తారని తెలిపారు.

గ్రామీణ మహిళల్లో ఆదాయ అసమానతలు

పర్యావరణ మార్పులే ప్రధాన కారణం: ఐరాస

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): పర్యావరణ మార్పులు దేశంలోని గ్రామీణ మహి ళల ఆదాయం తగ్గుదలకు కారణమవుతున్నాయని యూఎన్ తాజా నివేదిక పేర్కొన్నది. కరువు, వరదలు, అధిక ఉష్ణోగ్రతలు వంటి అంశాలు భారత్‌లో గ్రామీణ మహిళల ఆదాయంపై ప్రభావం చూపుతున్నాయని, అయినా జాతీయ వాతావరణ ప్రణాళికలో వాటి ఊసే లేదని యూనైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ పేర్కొన్నది. 2010-19 మధ్య లక్ష గ్రామీణ కుటుంబాల డాటాను విశ్లేషించిన ఎఫ్ఏవో.. పురుషుల కంటే స్త్రీలు నేతృత్వం వహించే గ్రామీణ కుటుంబాలలో పేదరికం చాలా ఉందని, వారు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపింది.

సమాధిలో భారీ బంగారు నిధి

వాషింగ్టన్, మార్చి 9: మధ్య అమెరికా దేశమైన పనామాలో పురావస్తు శాస్త్రవే త్తలు దాదాపు 1200 ఏండ్ల నాటి ఒక ఆసక్తికర సమాధిని గుర్తించారు. పనామా నగరానికి 100 మైళ్ల దూరంలోని ఎల్ కానో ఆర్కియాలజికల్ పార్కులో కను గొన్న ఈ సమాధిలో పలువురి శవాల అవ శేషాలతో పాటు భారీ యెత్తున బంగారు సంపదను గుర్తించారు. విలువైన బంగారు దుస్తులతో పాటు బెల్ట్‌లు, నగలు, తిమింగలం పన్నుతో అలంకరిం చిన చెవిపోగులు, బ్రాస్‌లెట్లు, గంటలు, సిరామిక్ వస్తువులు వంటివి ఇందులో ఉన్నాయి. కోక్లే సంస్కృతికి చెందిన ఒక ఉన్నతస్థాయి వర్గానికి చెందిన ప్రభువు సమాధిలో వీటిని గుర్తించారు. అప్పటి పోకడల ప్రకారం.. చనిపోయిన ఉన్నత స్థాయి వ్యక్తితో పాటు వారికి తోడుగా ఉండేందుకు బలిదానం చేసిన దాదాపు 32 మంది శవాల అవశేషాలను కూడా ఆ సమాధిలోనే గుర్తించినట్టు పురావస్తు శాస్త్ర వేత్త జులియో మాయో తెలిపారు.



చర్మ కణాలతో సంతాన లేమికి పరిష్కారం!

న్యూఢిల్లీ: సంతాన లేమితో బాధపడేవా రికి ఆశలు రేకెత్తించే వార్త ఇది. చర్మపు జీవాణువులను అండాలుగా మార్చి, తద్వారా ఆరోగ్యవంతమైన పిండాలను సృష్టించే ప్రక్రియను ఒరెగావ్ హెల్త్ అండ్ సైన్స్ విశ్వవిద్యాలయం పరిశోధకులు అభివృద్ధి చేశారు. వంధ్యత్వ చికిత్సకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఎలుక లపై దీనిని విజయవంతంగా ప్రయోగించి నట్లు ఓ పత్రికా ప్రకటనలో చెప్పారు. ఏడో ఓ నాటికి దీని ద్వారా సజాతి జంటలు కూడా ఇరువురి జీవ సంబంధం గల పిల్లలను పొందడానికి అవకాశం వస్తుందని తెలిపారు. దాత అండానికి సొంతంగా న్యూక్లియస్ లేనపుడు, చర్మపు జీవ కణపు న్యూక్లియస్‌ను ఆ డోనర్ ఎగ్‌గా మార్చడం ద్వారా ఐవీజీ (ఇన్ విట్రో గమెటోజెనెసిస్)ని సాధించినట్లు తెలిపారు. సెల్ రీప్రోగ్రామింగ్‌కు సాధార ణంగా అవసరమైన కల్చర్ పీరియడ్ నిడి విని తగ్గించడానికి ఈ సాంకేతికత ఉప యోగపడుతుందని చెప్పారు.

పట్టుదల.. ప్రశాంతతకు ప్రతిబింబం

ప్రత్యేకతల సమాహారం గగన్‌యాన్ యూనిఫామ్ • నిఫ్ట్ రూపకల్పన •70 డిజైన్లలో ఒకటి ఎంపిక

*బెంగళూరు, మార్చి 9: అంతరిక్ష రంగంలో భారత్ కీర్తిప్రతిష్ఠలను మరింత పెంచేలా త్వరలోనే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) గగన్‌యాన్ యాత్రను చేపట్ట నుంది. ఇది భారత్ చేపడుతున్న తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర. ఈ యాత్రకు వ్యోమగాములుగా భారత వాయు సేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాన్షు శుక్లా ఎంపికయ